COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేదీ : జూలై 19, 2016.

## రాజధానిని విదేశీ కంపెనీలకు తాకట్టుబెట్టే స్విస్ ఛాలెంజ్ నోటిఫికేషన్‌ను రద్దుచేయాలి.

**సిపిఐ(యం) డిమాండ్**

రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగాపెట్టి విదేశీ కంపెనీలకు దోచిపెట్టే రాజధాని స్విస్‌ఛాలెంజ్ నోటిఫికేషన్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రజా రాజధాని పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేట్ రాజధాని నిర్మాణానికి పూనుకుంటున్నదని క్యాబినెట్ ఆమోదం చేసిన సింగపూర్ కన్సార్టియం ప్రతిపాదనలు రుజువు చేస్తున్నాయి. రైతులనుండి సమీకరించిన భూములలో 1690 ఎకరాలను కారుచౌకగా విదేశీ కంపెనీలకు కట్టబెట్టడం శోచనీయం. రూ. 5,500కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వమే మౌలిక సదుపాయాలు కల్పించి విదేశీ కంపెనీలకు పన్నుల రాయితీలిచ్చి అభివృద్ధి చేసిన ప్లాట్లను అమ్ముకుని లాభాలు గడించే అవకాశం కల్పించే విధంగా స్విస్ ఛాలెంజ్ ప్రతిపాదనలతో సిగ్గుచేటు సింగపూర్ కంపెనీల విషమ షరతులకు ప్రభుత్వం తలొగ్గి రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టడం గర్హనీయం.

సింగపూర్ ప్రయివేటు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై స్విస్‌ఛాలెంజ్ పేరుతో మొక్కుబడితంతు నడుపుతోంది. సింగపూర్ సంస్థలు చెల్లించే ఆదాయ వివరాలను సీల్డ్ కవర్‌లో వుంచి బహిర్గతం చేయకుండా గోప్యంగా వుంచడం ద్వారా పోటీకి ఇతర కంపెనీలు పోటీకి రాకుండా అడ్డుకోవడం, బిడ్‌లో పాల్గొనే కంపెనీలనుండి వచ్చే ప్రతిపాదనలను తిరిగి సింగపూర్ కన్సార్టియం నుండి వారినే మాస్టర్ డెవలపర్‌గా ఎంపికజేసే కుట్ర నోటిఫికేషన్ ద్వారా తేటతెల్లమైంది. సీడ్ క్యాపిటల్‌లోని గ్రామాల్లో నివాసాలు మొదలు స్మశానాల వరకు మొత్తాన్ని తొలగించే దుర్మార్గ పూరితమైన ఆలోచనలు ఈ ప్రతిపాదనతో బట్టబయలయ్యాయి.

అన్ని విధాలా రాష్ట్రానికి, రాజధానికి అనర్థదాయకంగా వున్న స్విస్ ఛాలెంజ్ నోటిఫికేషన్ రద్దుచేయాలి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రాజధాని నిర్మాణం చేపట్టాలి. పారదర్శకమైన రీతిలో బహిరంగ టెండర్లు పిలవాలి. స్వదేశీ సంస్థలకు ప్రాధాన్యతనివ్వాలి. తక్షణమే ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పర్చాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి